GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : సోమవారం- డిసెంబర్ 11-2023 పేజీలు : 3

విలేకరులు కావలెను.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

Regd. No. 100/20

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

# ఛత్తీస్‌ఘఢ్ ముఖ్యమంత్రిగా గిరిజన నేత

## సర్పంచ్ నుంచి సీఎం వరకు ప్రస్థానం



**టీ మీడియా, డిసెంబర్ 10, రాయ్‌పూర్:**
ఎట్టకేలకు ఛత్తీస్‌గఢ్‌కు కొత్త ముఖ్యమంత్రి నియామకం జరిగింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన ఎనిమిది రోజులకు ఈరోజు రాయ్‌పూర్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన శాసనసభా పక్ష సమావేశంలో గిరిజన నేత విష్ణుదేవ్ సాయిని ఆమోదించారు. ఈ సమావేశంలో బీజేపీ పరిశీలకులు అర్జున్ ముండా, సర్బానంద సోనోవాల్, దుష్యంత్ గౌతమ్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు. అందరి అంగీకారంతోనే ఆయన పేరును ముఖ్యమంత్రిగా ప్రకటించారు. సీనియర్ నేతల్ని పక్కన పెట్టిన బీజేపీ.. వివాదాలు, వర్గపోరు అన్నీ విస్మరించి కొత్త ముఖానికి ఛత్తీస్‌గఢ్ అధికారాన్ని అప్పగించింది. అజిత్ జోగి తర్వాత ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి అయిన రెండవ గిరిజన వ్యక్తిగా విష్ణుదేవ్ ఖ్యాతిగాంచారు.

### విష్ణు దేవ్ సాయి, గిరిజన సమాజానికి పెద్ద ముఖం

విష్ణు దేవ్ సాయి ఛత్తీస్‌గఢ్ రాజకీయాలకు పెద్ద ముఖం. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్‌కు సన్నిహితుడు. రాష్ట్ర రాజకీయాలలో కీలకమైన గిరిజన సమాజానికి చెందిన నాయకుడు. 4 సార్లు ఎంపీగా, 2 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మోదీ ప్రభుత్వంలో కేంద్ర సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఛత్తీస్‌గఢ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రెండుసార్లు బాధ్యతలు నిర్వహించారు. ఆయనకు బీజేపీలో పని చేసిన మంచి అనుభవం ఉంది. ఆయన కుంకూరి ప్రాంతంలోని బాగియా గ్రామ నివాసి.

### సర్పంచ్ నుంచి రాజకీయ ప్రయాణం

విష్ణుదేవ్ తన రాజకీయ ప్రస్థానాన్ని 1989లో ప్రారంభించారు. 1990లో తన స్వగ్రామం బాగియా సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే ఏడాదిలో తప్కారా నుంచి ఎమ్మెల్యే అయ్యారు. 1998 వరకు మధ్యప్రదేశ్ అసెంబ్లీ సభ్యునిగా కొనసాగారు. 1999లో రాయ్‌గఢ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీ అయ్యారు. 2006లో బీజేపీ ఆయనను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా చేసింది. 2009లో మళ్లీ రాయ్‌గఢ్ లోక్‌సభ నుంచి ఎంపీ అయ్యారు. 2014లో రాయ్‌గఢ్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించి మూడోసారి ఎంపీ అయ్యారు. అలాగే కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వంలో తొలిసారిగా కేంద్ర రాష్ట్ర, ఉక్కు గనులు, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి పదవిని పొందారు.

### 4 సార్లు ఎంపీగా, ఇప్పటికీ గ్రామంలోనే నివాసం

విష్ణు దేవ్ 27 మే 2014 నుంచి 2019 వరకు మంత్రిగా ఉన్నారు. 2 డిసెంబర్ 2022 జాతీయ కార్యవర్గ సభ్యుడు అయ్యారు. 8 జూలై 2023న ఆయన జాతీయ కార్యవర్గ సభ్యునిగా నియమించబడ్డారు. 2020లో రాష్ట్ర అధ్యక్షుడయ్యారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. ఈ బలమైన రాజకీయ జీవితం కారణంగా, బీజేపీ ఈ రోజు ఆయనకు ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి పదవిని అప్పగించింది.

59 ఏళ్ల విష్ణు దేవ్ సాయి తండ్రి పేరు రామ్ ప్రసాద్ సాయి, తల్లి పేరు జష్మణి దేవిని వివాహం చేసుకున్నారు. ఆయన భార్య పేరు కౌసల్యా దేవి. ఆయనకు ఒక కుమారుడు, 2 కుమార్తెలు ఉన్నారు. ఆయనలోని విశేషమేమిటంటే.. ఎంపీగా ఉన్నప్పటికీ విష్ణు దేవ్‌సాయి ఊరు విడిచి వెళ్లకుండా ఇప్పటికీ తన ఊరు బాగియాలోని ఇంట్లోనే ఉంటున్నారు.

## సింగరేణి సీఎండీ పై...

# వేటు పడేనా..?

- సంస్థ సొమ్ము సమర్పయామి
- బంగారు బాతు లాంటి సంస్థకు బొక్కసం మిగిల్చరా..?

**టీ మీడియా, డిసెంబర్ 10, హైదరాబాద్ :**
మంచిర్యాల : కోల్ బెల్ట్ ప్రాంతాల్లో ఇప్పుడంతా సింగరేణి సీఎండీ గురించే చర్చ సాగుతోంది. ఆయనను ఎప్పుడు ఆ కుర్చీలోంచి సాగనంపుతారు..? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. పది సంవత్సరాలుగా కద లకుండా సీఎండీ కుర్చీని పట్టుకు వేలాడుతున్న ఆయన్ని... ఇక ఉన్నఫళంగా అవతలికి పంపడమే శరణ్యమని అంటున్నారు. వేల కోట్ల రూపాయల సంస్థ ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ధారాదత్తం చేసిన ఈ ఘనుడిని ససేమిరా సంస్థలో కొనసాగించ కూడదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యుత్ శాఖ సీఎండీ ని మించి ఈ శ్రీధరుడు సింగరేణిని దివాలా తీసేలా చేశాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైగా తనంతట తానుగా రాజీనామా చేసి నింపాదిగా జారుకునే ఎత్తుగడలకు శ్రీధరుడు పోతున్నాడని పలువురు వాపోతున్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇప్పుడు హాట్ టాపిక్ గామారారు సంస్థ సీఅండ్‌ండీ శ్రీధర్. దాదాపు తొమ్మిది సంవత్సరాలుగా సుదీర్ఘంగా ఇదే పదవిలో ఆయన కొనసాగుతున్నారు. బీఆర్ఎస్ప్ర భుత్వానికి నమ్మినబంటుగా ముద్ర వేసుకున్న ఆయన అందిన కాడికి అప్పనంగా ధారబోశారు. వేలకు వేల కోట్లు ప్రభుత్వానికి సింగరేణి నిధులు మళ్ళించారనే అపవాదులను ఆయన మూట గట్టుకున్నారు. ఒక్క జెన్ కో, ట్రాన్స్ కో సంస్థల నుండే సింగరేణి కాలరీస్ కు రూ.29 వేల కోట్లు బకాయిలు ఉండడం గమనార్హం. వీటితో పాటు మరో రూ.350 కోట్ల వడ్డీని బీఆర్ఎస్ ప్రభుత్వం మాఫీ చేసింది. అయినప్పటికీ ఆ సొమ్మును రాబట్టడానికి సీఅండ్‌ండీ శ్రీధర్ ఏమాత్రం చర్యలు తీసుకోలేదని, ప్రభుత్వానికి వంత పాడారనే విమర్శలు లేకపోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ప్రభుత్వం వచ్చిన దరిమిలా సింగరేణిలోనూ మార్పు అనివార్యమని కార్మికులు అభిప్రాయ పడుతున్నారు.



### పలు అవినీతి ఆరోపణలు

సింగరేణి సీఅంట్ఎండీ శ్రీధర్ పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. శ్రీరాంపూర్ లో నాలుగేళ్ల క్రితం జరిగిన డీజిల్ కుంభకోణంలో ఆయన పాత్ర ఉందనే వార్తలు వచ్చాయి. అదేవి ధంగా రామగుండం రీజియన్-1లో ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ఓబీ విషయంలో పెద్ద ఎత్తున కుంభకోణం చోటు చేసుకుంది. ఇందులోనూ సీఅంట్ఎండీ పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా ఆరోపణలు వచ్చినప్పుడల్లా ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకుని అంతా సర్ది పెట్టుకునే వాడని కొన్ని జాతీయ కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారు. సంస్థకు అదనపు ఆదాయం తెచ్చి పెట్టడంతో పాటు సింగ రేణిని పరిరక్షించేందుకు కృషి చేస్తాడని అనుకుంటే సంస్థ పుట్టి ముంచిన నిర్వాకం ఆయ నదనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. లాభాల బాటలో నడిచిన సంస్థను పూర్తిగా దివాలా తీసేలా చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుం దని కార్మికులు దుయ్య బడుతున్నారు. చివరికి జీతాలు ఇవ్వలేని దుస్థితికి తీసుకొచ్చారు. అయితే సంస్థ నిధులని కాకుండా కార్మికుల శ్రమ, నెత్తుటి చుక్కల ఆదాయం ఎటు దారి మళ్ళిందో తేలే దాకా రాజీనామా ఆమోదించకూ డదని కార్మిక వర్గాలు కోరుతున్నాయి.

# సంపద ప్రజలకు పంచడమే లక్ష్యం

- డిప్యూటీ సీఎం మల్లు బట్టీ విక్రమార్క



**టి మీడియా, డిసెంబర్10: ఖమ్మం:**
సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ప్రజా ప్రభుత్వం ప్రధానమైన ఏజెండాప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం. పనిచేస్తుంది.అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలు అమలు చేశాం. వంద రోజుల్లో మిగత నాలుగు గ్యారంటీలు అమలు చేస్తాం.ప్రజా ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థ ప్రతి సంస్థ ప్రజల కోసం పనిచేస్తుంది. ఈ పీపుల్స్ ప్రభుత్వాన్ని పూర్తిగా ప్రజలకు అంకితం.అసెంబ్లీలో పండుగ వాతావరణం లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టాం.మహిళా సాధికారతకు తొలి అడుగుగా రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఉచిత ఆర్టీసీ బస్సులను ప్రారంభించాం.రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని పది లక్షల రూపాయలకు పెంచుతూ అందించే గ్యారెంటీని ప్రారంభించాం.కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలకు వారంటీ లేదని ఎద్దేవా చేసిన బిఆర్ఎస్ నాయకులకు చెంపపెట్టు లాగా బాధ్యత తీసుకున్న రెండు రోజుల్లోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు హామీలను అమలు చేశాం.రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇండ్ల సమస్య, పోడు ల్యాండ్స్, ఇతర సమస్యలను పరిష్కరిస్తాం.
బహుళార్థ సాధక ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఐటి పరిశ్రమలు, ఏర్పాటు చేయడంతో పాటు సేవారంగాన్ని ప్రోత్సహిస్తాం.తాడిత పీడిత దళిత గిరిజన బడుగు బలహీన మైనార్టీ వర్గాల ప్రజలకు ఉత్పత్తి రంగాల్లో సృష్టించిన సంపదను పంచుతాం. అన్ని వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని జీవించే విధంగా ఇందిరమ్మ రాజ్యం తెస్తాం.అందరికీ ఇండ్లు కొలువులు ఇవ్వడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉంటుంది.గత పాలకులు ఖమ్మం జిల్లాకు గోదావరి నది జలాలు తీసుకురావాలన్న చిత్తశుద్ధి లేకపోవడం వల్ల గోదావరి జలాలు రాలేదు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులం కలిసికట్టుగా పనిచేసి ఖమ్మం జిల్లాకు గోదావరి నది జిల్లాలు తెస్తాం రైతుల కాళ్లు కడుగుతాం

ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా బ్రతికే జీవితాన్ని గడపడం కోసం ప్రజాపాలనఅందిస్తాం.జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని ఇంటి స్థలాలు ఇచ్చాం.బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించింది.జర్నలిస్టుల ఇండ్ల సమస్య పరిష్కారానికి కోర్టు అనుమతులు ఇచ్చినప్పటికీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు పెట్టింది.ఖమ్మంలో 10 అసెంబ్లీ స్థానాలకు గాను తొమిది స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి గెలిపించిన జిల్లా ప్రజలకు కృతజ్ఞతలుప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీకి అమూల్యమైన ఓట్లు వేసిన ఓటర్లకు ధన్యవాదాలు

## శ్వేతపత్రంతో లెక్కలు తేలాలి

# రేవంత్ సర్కార్ కసరత్తు

- గత ప్రభుత్వ లెక్కలు బయటపెట్టే ప్రయత్నం





**టీ మీడియా, డిసెంబర్ 10, హైదరాబాద్ :**
లెక్కలు తేలాలి. ఇదే ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం నుంచి పదే పదే వినిపిస్తున్న మాటలు. మేం చెప్పినవన్నీ చేస్తాం అంటూనే.. ఇప్పుడు తెలంగాణ పరిస్థితి ఏంటనే దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలనిరేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంపైనే కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించింది. దీంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పథకాలను అమలు చేస్తూనే.. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగానే అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలనే దానిపై రేవంత్ సర్కార్ దృష్టిపెట్టింది. విద్యుత్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి.. ఈ రంగంపై శ్వేతపత్రం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్టు వార్తలు వచ్చాయి. ఇదే విషయాన్ని మంత్రులు పదే పదే చెబుతున్నారు.

### గత ప్రభుత్వపు లెక్కలు బయటపెట్టే ప్రయత్నం

శ్వేతపత్రంతో గత తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగిందనే విషయాన్ని లెక్కలతో ప్రజల ముందు ఉంచాలని కాంగ్రెస్ సర్కార్ భావిస్తోంది. ఇలా చేయడం ద్వారా గతంలో ఏం జరిగిందనే విషయాన్ని ప్రజలకు వివరించే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను టార్గెట్ చేసేందుకు శ్వేతపత్రం అధికార పార్టీకి ఒక అస్త్రంగా నిలుస్తుందనే చర్చ కూడా జరుగుతోంది. అధికారం చేపట్టిన రోజు నుంచే శ్వేతపత్రం విడుదలపై కాంగ్రెస్ ప్రకటనలు చేస్తుండటంతో.. వైట్ పేపర్ విడుదలైతే తెలంగాణలో అధికార, విపక్షాల మధ్య పొలిటికల్ ఫైట్ మొదలుకావడం ఖాయంగా కనిపిస్తోంది.

## మేడారం జాతరకు

# మంజూరు కాని నిధులు..

- మిగిలి ఉంది 72 రోజులే..



**టీ మీడియా, డిసెంబర్ 10, తెలంగాణ కుంభమేళ ..**
ఆసియాలోని అతి పెద్ద గిరిజన జాతరకు రెడీ అవుతుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రెండేళ్లకు ఒక సారి సమ్మక్క, సారలమ్మ జాతరకు తేదీలను ఇప్పటికే ప్రకటించారు. అడవితల్లుల దర్శనం కోసం భారీ సంఖ్యలో తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాదు దేశంలో అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తారు. ఆదివాసీయులు నిర్వహించే మహా జాతరను సంప్రదాయంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేడారం జాతర ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరగనుంది.రెండు సంవత్సరాలకు ఒక సారి జరిగే ఈ అడవిబిడ్డల జాతరకు ఏర్పాట్లు నాలుగు నెలల ముందు నుంచే మొదలు పెడతారు. ఈ జాతర ఏర్పాట్ల కోసం చేయాల్సిన పనుల జాబితాను ప్రతిపాదనను మొత్తం 21 శాఖలు ప్రతిపాదనలను జూలై నెలలో సిద్ధం చేశాయి. అయితే గత ప్రభుత్వం నిధులను కేటాయించలేదు. గత ఐదు నెలలు అయినా కేటాయించలేదు. నిధుల జాప్యంతో జాతర ఏర్పాట్లు పనులు ఇప్పటికీ మొదలు కాలేదు.

### జాతర కోసం చేయాల్సిన పనులు ఎన్నో..

జాతరకు వెళ్లే రోడ్ల నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం టాయిలెట్స్ , స్నాన ఘట్టాలు, కల్యాణ కట్టలు, వాటర్ ట్యాంకులు, భక్తులు అమ్మవార్ల దర్శనం కోసం వెళ్లే క్యూ లైన్లు, చెక్‌డ్యాంలు, హోల్డింగ్ పాయింట్లు, సీసీ కెమెరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్, డంప్‌యార్డ్ వంటి తదితర నిర్మాణాలను చేయాల్సి ఉంది. అయితే ఈ పనులకు నిధులు లేకపోవడంతో ఇంకా మొదలు పెట్టలేదు.. కేవలం మేడారం జాతరకు 72 రోజులు మాత్రమే మిగిలి ఉంది.

### కొలువైన కొత్త ప్రభుత్వం..

మేడారం మహా జాతరకు చేయాల్సిన ఏర్పాట్లు.. నిధుల మంజూరు కోసం ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని.. అయితే ఇంతలో ఎన్నికల డేట్ రిలీజ్ కావడం.. ఎన్నికల కోడ్ అమలు చేయాల్సి రావడంతో నిధుల కేటాయింపులో ఆలస్యం అయిందని తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు పూర్తి అయ్యి.. కొత్త ప్రభుత్వం ఏర్పడిందని.. ఇపుడు జాతర ఏర్పాట్లు .. నిధులను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని చెప్పారు. త్వరలోనే పనులు చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు.

### రాజమండ్రి నుంచి విమాన సర్వీసులు పెంచుతాం

- జ్యోతిరాధిత్య ఎమ్ సింధియా

**టీ మీడియా, డిసెంబర్ 10,రాజమండ్రి:** తూర్పుగోదావరి: రాజమండ్రి నుంచి అన్ని ప్రాంతాలకు విమాన సర్వీసులు అందుబాటులోకి తెస్తామని కేంద్ర పౌర విమానాయన, ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాధిత్య ఎమ్ సింధియా తెలిపారు. కోరుకొండ మండలం బూరుగుపల్లిలో శనివారం నిర్వహించిన వికాసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ%ొ%సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన రాజమండ్రి రావడం సంతోషంగా ఉంది. రాజమండ్రి ఎయిర్ పోర్టును అభివఅద్ధి చేస్తాం. ఆధునిక టెక్నాలజీతో రాజమండ్రి ఎయిర్ పోర్టు టెర్మినల్ నిర్మాణం జరుగుతుంది. టెర్మినల్ నిర్మాణం సకాలంలో పూర్తిచేసి రాజమండ్రి నగరాన్ని అద్భుతమైన మహానగరంగా తీర్చిదిద్దుతామని జ్యోతిరాధిత్య ఎమ్ సింధియా పేర్కొన్నారు.

# పాత పొత్తు.. కొత్తగా పొడుస్తుందా..?

• ఎంఐఎం, కాంగ్రెస్ దోస్తీపై రాజకీయ వర్గాల్లో చర్చ..




**టీ మీడియా, డిసెంబర్ 10, హైదరాబాద్ :**
తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. సీఎంగా రేవంత్ రెడ్డి, కొత్త మంత్రులు కూడా ప్రమాణాస్వీకారం చేశారు. అసెంబ్లీలో కొత్తగా గెలుపొందిన ఎమ్మెల్యేలు సైతం ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ రాజ్‌భవన్‌లో గవర్నర్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి, అసెంబ్లీలో ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు బహిష్కరించారు. పాలిటిక్స్‌లో శాశ్వత శత్రువులు, మిత్రులు ఎవరూ ఉండరన్నది జగమేరిగిన సత్యం. తాజాగా జరిగిన కీలక పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్– ఎంఐఎంల మధ్య పాత పొత్తు కొత్తగా పొడిచిందా..? అనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీని నియమించడంతోఆ పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపింది. మొన్నటి ఎన్నికల్లో నువ్వా.. నేనా..? అన్నట్టూ ఇరు పార్టీల నేతల మధ్య మాటల తూటాలు పేలాయి. పాతబస్తీ సెంట్రిక్‌గా రాజకీయాలు వ్యూహ, ప్రతి వ్యూహాలతో పిక్స్ చేరాయి. ఎలాగైనా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాలని కొన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టిందన్న ఆరోపణలు వినిపించాయి. ఫలితాలు కూడా అదే తీరుగా రావడం గమనార్హం. ఇంకో కోణంలో బీజేపీకి .. ఎంఐఎం బీ టీమ్ అంటూ సోషల్ మీడియలో వార్తలు వైరల్‌గా మారాయి. ఈ వార్తలను ఖండించిన అసదుద్దీన్ వీటిపై వివరణ ఇచ్చుకోవల్సి వచ్చింది..తాజాగా జరిగిన ఛత్తీస్?గఢ్, మధ్యప్రదేశ్‌లలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తోందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినా.. రిజల్ట్స్ మాత్రం భిన్నంగా వచ్చాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీ చేసిందన్న ఆరోపణలు వినిపించాయి. కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తే ఒక విధంగా అది బీజేపీకి ప్లస్ అవుతుందని ఊహించిన ఆ పార్టీ సీనియర్లు కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుంటే బెటరంటూ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బహిరంగ మద్దతు ప్రకటించిన ఎంఐఎం, తాజాగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం అక్బరుద్దీన్ ఒవైసీని నియమించడంతో.. కొత్త పొత్తులకు క్లూ కావొచ్చంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలోనూ కాంగ్రెస్ తో దోస్తీ చేయడంతో ఈ అనుమానాలు మరింత బల పడుతున్నాయి. ఇదే నిజం అయితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇరు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఒకటి రెండు సీట్లు ఎంఐఎంకు పోగా.. మిగిలిన సీట్లలో ముస్లిం ఓట్లతో ఎక్కువ స్థానాలు గెలుచుకోవచ్చని అభిప్రాయంలో ఉంది కాంగ్రెస్. పొత్తు కుదిరితే కేంద్రంలో ఒకవేళ ఇండియా కూటమి అధికారంలోకి రాకున్నా.! తెలంగాణలో అధికారపార్టీతో పాలన కొనసాగించవచ్చని ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.. ఏది ఏమైనా పదేళ్ల నుంచి బీఆర్ఎస్‌తో స్నేహం చేసిన ఎంఐఎం ఆ పార్టీతోనే కొనసాగుతుందా? లేక ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీవైపు ఉంటుందా? వేరే పరిణామాలు ఏమైనా ఉంటాయా అనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. వీటిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.

## నాణ్యమైన విద్యతోనే.. విప్లవాత్మక మార్పులు

• క్రాంతి కీన్ అకాడమీ ప్రిన్సిపల్ కళ్యాణి



**టీ మీడియా, డిసెంబర్ 10, జవహర్ నగర్ :**
నాణ్యమైన విద్యతోనే దేశంలో విప్లవాత్మక మార్పులు సంభవిస్తాయని, పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని క్రాంతికీన్ అకాడమీ ప్రిన్సిపల్ కళ్యాణి సూచించారు. దమ్మాయిగూడ క్రాంతికీన్ అకడామీ ఫర్ సైనిక్, ఆర్ఎంఎస్ ఆధ్వర్యంలో మిలటరీ స్కూల్స్ నమూనా పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ఆన్లైన్, ఆఫ్ లైన్లో నిర్వహించగా 600మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కళ్యాణి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థులు చదువులో ప్రావీణ్యం సాధించాలని, విద్యే భవిష్యత్తును నిర్దేశిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగే ఆర్ఎంఎస్ 6వ తరగతి ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ నమూనా పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పై చదువులు చదివే విద్యార్థులు చేయలేని అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ ఈ 5 వ తరగతి చదివే పిల్లలు వట్టు సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతికీన్ అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.




## 500 మందికి దుప్పట్లు, చీరల పంపిణీ

• వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**టీ మీడియా, డిసెంబర్ 10, రామచంద్రపురం:**
ద్రాక్షారామలో 500 మంది వృద్ధులు, వికలాంగులు, పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సత్య సాయి ట్రస్ట్ ఫర్ సోషల్ వెల్ఫేర్ విశాఖకు చెందిన శివకోటి మధుసూధనరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. భీమేశ్వర స్వామి అతిథి గృహం వద్ద వారం దరికీ భోజనం, ప్రసాదాలు,అందజేశారు. మధుసూధనరావు మాట్లా డుతూ ప్రతీ ఏటా తమ బృందం 50 మంది సభ్యులు తో విశాఖ నుంచి ద్రాక్షారామ వచ్చి పేదలకు సేవ చేస్తున్నామన్నారు. విశాఖలో కెజిహెచ్ వద్ద ప్రతి రోజూ 500 మందికి ఉచితంగా భోజ నం ఏర్పాటు చేస్తామ న్నారు. నేటికి 14 ఏళ్లుగా ద్రాక్షారామ వస్తున్నామన్నారు. కార్య క్రమంలో ట్రస్ట్ సభ్యుడు ఇవటూరి రవి కిరణ్, మాజీ సర్పంచ్ యాట్ల చిన్న అప్పారావు, విస్సా ప్రగడ కృష్ణ మూర్తి, విజయలక్ష్మి, యాట్ల నాగేశ్వరరావు, మాకం కామేశ్వరరావు, వై. జగదీష్ బాబు, ఎం.శ్రీనివాస్, ఎం.పద్మావతి, పి.లక్ష్మి, వై.అనితా, ట్రస్ట్‌సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే కు స్వాగతం

• వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్
• మండ్ల దేవన్న నాయుడు



**టీ మీడియా, డిసెంబర్ 10, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం ఓ ప్రకటనలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు తెలుపుతూ డిసెంబర్ 9న వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసుకుని సోమవారం నాడు వనపర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డికి వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలకనున్నారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.వారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం చేస్తారని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకులు, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు తెలిపారు.

## నాయినిపల్లి మైసమ్మ తల్లిని దర్శించుకున్న

• మంత్రి జూపల్లి కృష్ణారావు



**టీ మీడియా, డిసెంబర్ 10, వనపర్తి బ్యూరో :**
కొల్లాపూర్ ప్రజల ఆరాధ్య దైవం అయిన నాయినిపల్లి మైసమ్మ తల్లి సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అదివారం తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మైసమ్మ తల్లిని దర్శించుకున్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.మైసమ్మ తల్లి దర్శనానికి ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు అని ఆలయ అభివృద్ధి కి మరింతగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మైసమ్మ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ ,పెద్ద కొత్తపల్లి మండల ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్ , జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య ,ఇతర ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలి

**టీ మీడియా, డిసెంబర్ 10, వనపర్తి బ్యూరో :**
ఇప్పుడిప్పుడే నష్టాల్లో నుండి బయటికొస్తున్న ఆర్టీసీ మీద మహిళలకు ఉచిత ప్రయాణం హామీ అమలు పెను భారాన్ని మోపబోతున్నది. ఇది దాదాపుగా 50 వేల మంది ఆర్టీసి కార్మికుల జీవితాల మీద కూడా ప్రభావం చూపబోతున్నది. అంతే కాకుండా చాలా గ్రామాలకు ఆర్టీసి బస్సులు తెలంగాణ వచ్చినప్పటినుండి రకరకాల కారణాల వల్ల బందుపెట్టింద్రు. ఇప్పుడు మళ్లీ ఆ సర్వీసులను పునరుద్ధరిస్తారా అన్నది కూడా ప్రశ్నార్థకంగా మిగిలింది! అదే విధంగా లక్షలాది మంది ఆటో డ్రైవర్లు తమకు తగినంత ప్యాసింజర్లు దొరకక రోడ్ల మీద పడతామేమోనని భయపడుతున్నారు. ఊర్లల్లో తగిన పని దొరక్క పట్నాలకు వలస వచ్చి రేకుల షెడ్లలో ఉంటూ కిరాయి ఆటోలను నడుపుతూ పొట్టగడుపుకుంటున్న ఆటో డ్రైవరు సోదరులను ప్రభుత్వమే ఆదుకోవాలని కొందరు డ్రైవర్లు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కవిత్వం



రేగి చెట్టుకు పూసిన పువ్వంత రేవంతు నాడు నువ్వు.
రేగు పండువంటి నీ నవ్వు, రేవంత్ నువ్వు .
నాడు కాంగ్రెస్ పై కాలు దువ్విన నువ్వు.
నేడు కాంగ్రెస్ కే! కాడెద్దువైనవునువ్వు .
నాడు గీత కోసం ఈ తలెన్నో ఈదిన నువ్వు .
నేడు గీతగిసి కొట్లాడినవువ్వు ,
కందనూరుకు కలబందవై, మిడ్జిలకు మిలుగువై,పాలమూరుకుముకుంద వై,
కొడంగల్ ను కొట్టి ఓరుగల్లు, ఒడిసిపెట్టి,
భాగ్యనగరం భవిష్యత్తు నేడు నువ్వు.
జయము జయము రా నీకు రేవంతు జై కొట్టడమే మా వంతు

- గంగవరం రామకృష్ణారెడ్డి ప్రధానోపాధ్యాయులు



## ప్రాచీన సంగీత నృత్య కళలను అందరూ ప్రోత్సహించాలి

• ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 10, మహానంది :**
ప్రాచీన సంగీత నృత్య కళలను అందరూ ప్రోత్సహించాలని మహానంది ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మహానంది పుణ్యక్షేత్రంలో మహానందీశ్వరునికి కార్తీకం నృత్య నీరాజనం పురస్కరించుకొని నంద్యాల జిల్లా జానపద, భజన బృంద కళాకారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో, మహానంది దేవస్థానం అధికారుల సహకారంతో మహానంది కళ వేదిక మీద కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శించారు.ఈ నృత్యాలు వేలాది మంది భక్తులను ఆకట్టుకున్నవి.ఈ సందర్భంగా జరిగిన సభలో మహానంది దేవస్థానం ఈవో కె చంద్రశేఖర్ రెడ్డి , జానపద కళాకారుల సంఘం నంద్యాల జిల్లా కన్వీనర్ టి.రామచంద్రుడు, గురువు కె రామకృష్ణ నరసయ్య మాట్లాడుతూ భారతదేశంలో కనుమరుగవుతున్న ప్రాచీన సంగీత, నృత్య కళలను అందరూ ప్రోత్సహించాలని, మహానంది క్షేత్రంలో నిత్యం కళారూపాలు ప్రదర్శించబడాలని, కళాకారుల అభివృద్ధికి మహానంది కేంద్ర బిందువు కావాలని, తద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించి, ప్రజల మధ్య సోదర భావం, ఐక్యమత్యం పెంచేందుకు తోడ్పడాలని అందుకోసం ప్రజలందరూ కలల అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. నూతన టెక్నాలజీ వల్ల రోజురోజుకు పెరిగిపోతున్న విష సంస్కృతి వల్ల, ప్రజల్లో చెడు వ్యసనాలు ప్రబలకుండా ఉండేందుకు కలలు అభివృద్ధి జరగాలని తెలిపారు. ఈవో మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మహానంది కళాక్షేత్రంలో కలల అభివృద్ధి కోసం తన వంతు సహకరిస్తానని, అందుకు కళాకారులు తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం కళాకారులకు ప్రశంసా పత్రాలతో పాటు, పూలకు దుశాల్వాదార గురువులకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కళామండలి నాయకులు శివరామిరెడ్డి,కళాకారులు రంగస్వామి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## శరీరక దృఢత్వం, మానసికోల్లాసం క్రీడాల తోనే సాధ్యం

• అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆల్ ఇండియా అబ్జర్వడ్
• డాక్టర్ సొలపోగుల స్వాములు



**టీ మీడియా, డిసెంబర్ 10, జవహర్నగర్ :**
శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం క్రీడాలతోనే సాధ్యం అని, ప్రతి ఒక్కరిలో పోటీతత్వ పెరగాలని అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆల్ ఇండియా అబ్జర్వర్ డాక్టర్ సొలపోగుల స్వాములు అన్నారు. ఆదివారం తెలంగాణ క్రీడా పాఠశాలలో జిల్లా స్థాయి అండర్ 14, 16 విభాగాలలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఎఫ్ఎస్ఐ అబ్జర్వర్ సొలపోగుల స్వాములు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ క్రీడాకారులకు అంతర్జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతాలు ఉన్నాయని, చిన్నప్పటి నుంచే నైపుణ్యంతో కూడిన ఆటలు నేర్చుకోవాలని సూచించారు. జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన 13మంది క్రీడాకారులను అభినందించారు. అండర్ 14, 16 విభాగాల అథ్లెటిక్స్ పోటీలు ఉత్సాహంగా సాగాయని ఆర్గనైజర్ కూరపాటి రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షుడు ప్రభుకుమార్, సెక్రటరీ స్టాన్లీజోన్స్, సమ్మన్న, ప్రభుదాస్, అశోక్, దయూశ్, వీర శేఖర్, ప్రశాంత్, నరేష్, సురేందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ రమేష్ జన్మదిన వేడుకలు



**టీ మీడియా, డిసెంబర్ 10, మహానంది:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ రమేష్ ఎంబిబిఎస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం హాస్పిటల్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ రమేష్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులకు కేక్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ ను భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీను,రవి మోహన్, జ్యోతి, కమలాకర్, స్నేహ,గిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో.. ఉచితంగా మహాలక్ష్మిలు

• కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



**టీ మీడియా, డిసెంబర్ 10, జవహర్ నగర్ :**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారమే పథకం ప్రారంభించామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్యాదయ్ అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తామని చెప్పిన ప్రకారమే ఆదివారం జవహర్ నగర్ కార్పొరేషన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, కార్పొరేటర్ నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్యాదవ్ మాట్లాడారు. ఆరుగ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భరోసా కల్పిస్తుందన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్ల నియామకాలు రద్దు..!

**టీ మీడియా, డిసెంబర్ 10, హైదరాబాద్ :**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలోని పలు కార్పొరేషన్ చైర్మన్ల నియామకాలను రద్దు చేసింది. ఈ మేరకు నియామకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఆదేశాల నేపథ్యంలో 54 మంది కార్పొరేషన్ల చైర్మన్ల నియామకాలను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఆయా కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించిన విషయం తెలిసిందే. గత ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రభుత్వం మారడంతో ఇప్పటికే పలు కార్పొరేషన్ల చైర్మన్లు తమ పదవులకు రాజీనామాలు చేశారు. ఇదిలా ఉండగా.. రెండు రోజుల కింద సర్కారు.. ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న ఏడుగురిని తొలగించిన విషయం తెలిసిందే. వీరితో పాటు స్పెషల్ ఆఫీసర్ల నియామకాలను సైతం రద్దు చేసింది.

## పచ్చదనం పెంచేందుకు కలిసికట్టుగా పని చేస్తాం

• మంత్రి కొండా సురేఖ



**టీ మీడియా, డిసెంబర్ 10, హైదరాబాద్**
: రాష్ట్రంలో అడవులు, పర్యావరణం రక్షణకు, పచ్చదనం మరింతగా పెంచేందుకు కలిసికట్టుగా పని చేస్తామని రాష్ట్ర అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు సచివాలయంలో నాలుగో అంతస్తులోని కార్యాలయంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపునకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అధికారులు పండితులు మంత్రి దంపతులను కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.

## అయోధ్యలో రాములవారి విగ్రహ ప్రతిష్టాపన..

• ఇవి నిజంగా శుభగడియలు • ఎమ్మెల్సీ కవిత



**టీ మీడియా, డిసెంబర్ 10, హైదరాబాద్ :**
అయోధ్య రామమందిరంలో వచ్చే నెల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపనతో కోట్లాది హిందువుల కల నిజం కాబోతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిరంలో రాములవారిని ప్రతిష్టించే గర్భగుడి ఫొటోలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ విడుదల చేసిన నేపథ్యంలో కవిత ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ట్రస్ట్ విడుదల చేసిన అయోధ్య రామ మందిరం గర్భగుడికి సంబంధించిన ఫొటోలతో రూపొందించిన వీడియోను పోస్ట్ కు జత చేశారు. 'అయోధ్యలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపనతో కోట్లాది హిందువుల కల నిజం కాబోతున్న శుభసమయంలో తెలంగాణతో పాటు దేశ ప్రజలందరూ స్వాగతించాల్సిన శుభ ఘడియలు.' అని పేర్కొన్నారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం జరగాలన్న హిందువుల ఆకాంక్ష త్వరలో నెరవేరుతుండడం సంతోషకరమన్నారు. రామాలయాన్ని సందర్శించడానికి ఎంతో మంది ఎదురుచూస్తున్నారని తెలిపారు.

## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 10, హైదరాబాద్ :**
అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఆయనకు హైకమాండ్ మంత్రి పదవి ఇచ్చింది. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని సచివాలయంలో తన చాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ముఖ్యమైన ఫైళ్ల మీద సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో పలువురు మంత్రి కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తన చావుకు ముఖ్యమంత్రి జగనే కారణం

• ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఆత్మహత్యాయత్నం



**టీ మీడియా, డిసెంబర్ 10, అనంతపురం:**
సీపీఎస్ రద్దు చేయలేదన్న ఆవేదనతో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన అనంతపురం జిల్లా పెన్నఅహోబిలంలో ఆదివారం (డిసెంబర్ 10) చోటుచేసుకుంది. జిల్లాలోని ఉరవకొండ మండలం చిన్న ముస్తూరుకు చెందిన మల్లేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. జీతం సమయానికి అందడం లేదనీ, సీపీఎస్ రద్దు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ 5 పేజీల సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.తన చావుకు ముఖ్యమంత్రి జగనే కారణమంటూ సూసైడ్ లేఖలో రాసి.. దానిని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశాడు. అనంతరం సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పెన్నఅహోబిలం ఆలయం పరిసరాల్లో పాయిజన్ సేవించాడు. గమనించిన స్థానికులు ఉపాధ్యాయుడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మల్లేశ్ ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## మిచౌంగ్ తుపాను బాధితులను ఆదుకోండి

• మోడీకి చంద్రబాబు లేఖ



**టీ మీడియా, డిసెంబర్ 10, అమరావతి:**
మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆదుకోవాలని ప్రధాని మోడీకి టిడిపి అధినేత చంద్రబాబు లేఖ రాశారు. తుపానును జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాలని కోరారు. రాష్ట్రంలోని 15 జిల్లాల్లో తుపాను తీవ్ర ప్రభావం చూపించిందన్నారు. "22 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుపాను కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. 10వేల కోట్ల మేర పంట నష్టం ఉంటుందని అంచనా. దాదాపు 770 కి.మీ మేర రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తాగునీరు, నీటిపారుదల, విద్యుత్, కమ్యూనికేషన్ రంగాలకు నష్టం. వ్యవసాయంతో పాటు ఆక్వా రంగం కూడా నష్టపోయింది. తుపాను నష్టం అంచనాకు కేంద్ర బృందాన్ని పంపాలి" అని మోడీకి రాసిన లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు

# సిర్పూర్ కాగజ్‌నగర్ రైలు ఇంజిన్‌లో పొగలు..

- బీబీనగర్‌లో నిలిపివేత



**టీ మీడియా, డిసెంబర్ 10, సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ %--% సిర్పూర్ కాగజ్‌నగర్ రైలుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. బీబీనగర్ సమీపంలో రైలులో నుంచి పొగలు రావడం గమనించిన ప్రయాణికులు అప్రమత్తమయ్యారు. వెంటనే చైన్ లాగి రైలును నిలిపివేశారు. అనంతరం రైల్వే సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వారు బీబీనగర్ స్టేషన్‌లో రైలును నిలిపివేశారు.రైలు ఇంజిన్ బ్రేక్ లైనర్లు బలంగా పట్టేయడంతోనే పొగలు వ్యాపించినట్లు రైల్వే సిబ్బంది గుర్తించారు. వెంటనే దానికి మరమ్మతులు చేశారు. దాదాపు 20 నిమిషాల తర్వాత రైలు యథావిధిగా బయలుదేరింది. కాగా, త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు.

# సుఖ్‌దేవ్ సింగ్ హత్య కేసు..

- ముగ్గురు నిందితులు అరెస్ట్



**టీ మీడియా, డిసెంబర్ 10, న్యూఢిల్లీ:** రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ణిసేన అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి హత్య కేసులో ముగ్గురు నిందితులను ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఇద్దరు సుఖ్‌దేవ్ సింగ్‌పై కాల్పులు జరిపిన వాళ్లు కాగా, మరో వ్యక్తి ఈ హత్య కోసం నిందితులకు సహకరించినట్లు తెలిసింది. ప్రస్తుతం నిందితులు ముగ్గురిని తాము అదుపులోకి తీసుకున్నామని ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్‌కు చెందిన స్పెషల్ పోలీస్ కమిషనర్ రవీంద్ర యాదవ్ వెల్లడించారు. కేసు నమోదైనప్పటి నుంచి నిందితులను నిరంతరాయంగా ట్రాక్ చేశామని, చివరికి చండీగఢ్‌లో వాళ్లు పట్టుబడ్డారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఫార్మాలిటీస్ అన్ని పూర్తయిన తర్వాత నిందితులు ముగ్గురిని రాజస్థాన్ పోలీసులకు అప్పగిస్తామని చెప్పారు. కాగా, కొద్దిసేపటి క్రితం నిందితులను పోలీసులు ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ కార్యాలయం నుంచి బయటికి తీసుకెళ్లిన దృశ్యాలు నేషనల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కాగా, ఈ నెల 5న జైపూర్‌లోని తన నివాసంలో రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ణిసేన అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి దారుణ హత్యకు గురయ్యారు. బైకు మీద వచ్చిన ఇద్దరు వ్యక్తులు సుఖ్‌దేవ్ సింగ్‌తో మాట్లాడుతున్నట్టుగా నటించి ఒక్కసారిగా కాల్పులు జరిపారు. కుటుంబసభ్యులు సుఖ్‌దేవ్‌ను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు.

# మూలమలుపులు ప్రమాదాలకు నిలయాలు

- కనబడని సూచిక బోర్డులు
- గాయాలపాలై మృత్యువడిలోకి అనేకమంది వాహనదారులు
- స్పందించని సంబంధిత అధికారులు



**టీ మీడియా, డిసెంబర్ 10, మహానంది:** నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల అడవి ప్రాంతంలోని రోడ్లు మలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. అనేక మంది తీవ్ర గాయాలపాలై మృత్యువడిలోకి వెళ్లిన సంఘటనలు చాలానే ఉన్నాయి. మూల మలుపుల వద్ద కనబడని సూచిక బోర్డులు. నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల అడవి ప్రాంతంలోని మలుపుల వద్ద సరైన సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ మలుపుల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో, ప్రతినిత్యం వాహనదారులు ఏదో ఒక రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడుతున్నారు. కొత్త వారు మరింత జాగ్రత్త తీసుకోకుండా ఈ రోడ్ల పై ప్రయాణం చేస్తే ప్రమాదం నుంచి తప్పించుకోలేరనడంలో అతిశయోక్తి లేదు. ఈ రహదారి గుండా రోజు ప్రముఖుల ప్రయాణం, ఈ రోడ్ల మీదుగా నిత్యం ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర,జిల్లా అధికారులు ఏదో ఒక పని పై ప్రయాణం చేస్తూనే వుంటారు. అయినా వారికి ప్రమాదకరంగా ఉన్న మూలమలుపుల వద్ద లేని సూచిక బోర్డులు కనిపించకపోవడం శోచనీయం. సంబంధిత అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటుచేసి, రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# మహానంది క్షేత్రంలో ఘనంగా నందీశ్వరాభిషేకం



**టీ మీడియా, డిసెంబర్ 10, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం బహుళ త్రయోదశిని పురస్కరించుకొని ప్రదోషకాలంలో నందీశ్వరునికి విశేష అభిషేకాలు, అర్చనలు మహా మంగళ హారతులను ఆదివారం నిర్వహించారు. ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి,సుధాకుమారి దంపతులు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డి సతీమణి ఉమామహేశ్వరమ్మ, దాతలు పోగుల మహేశ్వర్ రెడ్డి, చంద్రశేఖరమ్మ దంపతులతో ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని విశేషంగా క్షీరాభిషేకం చేయించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అదుపుతప్పి చెరువులో పడిన కారు..

- నలుగురు విద్యార్థులు మృతి



**టీ మీడియా, డిసెంబర్ 10, కర్ణాటక :** కర్ణాటకలోని చిక్‌బళ్లాపూర్ వద్ద శనివారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న ఓ కారు అదుపుతప్పి ఆమని గోపాలకృష్ణ చెరువులో పడిపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు యువకులు దుర్మరణం చెందారు.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న చిక్‌బళ్లాపూర్ పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. మృతులను రేవా కాలేజీ విద్యార్థులుగా గుర్తించారు. ఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.



# త్వరగా కోలుకుని అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనాలని కెసిఆర్‌ను కోరా ”

## సిఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 10, హైదరాబాద్ :** ” త్వరగా కోలుకుని అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనాలని కెసిఆర్‌ను కోరా ” అని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం అర్ధరాత్రి ఎర్రవల్లి నివాసంలోని బాత్‌రూంలో కెసిఆర్ జారిపడటంతో ఎడమ తుంటికి తీవ్ర గాయమైన సంగతి తెలిసిందే. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రి వైద్యులు ఆయనకు శుక్రవారం రాత్రి తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్న వైద్యులు శనివారం వాకర్ సాయంతో నెమ్మదిగా అడుగులు వేయించారు. ఈ నేపథ్యంలో %ాా% ఆదివారం ఉదయం హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో ఉన్న బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను సిఎం రేవంత్ పరామర్శించారు. మంత్రి సీతక్క, షబ్బీర్ అలీతో కలిసి ఆస్పత్రికి వెళ్లిన రేవంత్.. కెసిఆర్‌ను కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని మాజీ మంత్రి కెటిఆర్, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి బయట మీడియాతో సిఎం మాట్లాడారు. కెసిఆర్‌ను పరామర్శించాననీ.. క్రమంగా కోలుకుంటున్నారనీ చెప్పారు. ఆయన వైద్యం కోసం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సిఎస్‌ను ఆదేశించానన్నారు. కెసిఆర్ త్వరగా కోలుకొని అసెంబ్లీకి రావాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. మంచి ప్రభుత్వ పాలన అందించడానికి ఆయన సూచనలు అవసరం ఉందని తెలిపారు. ప్రజల పక్షాన అసెంబ్లీలో కెసిఆర్ మాట్లాడాల్సిన అవసరముందని, త్వరగా కోలుకుని అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనాలని కెసిఆర్‌ను కోరానని రేవంత్ చెప్పారు.

# గాంధీ కాంగ్రెస్ సంబరాల్లో టీడీపీ జెండాలు

- క్లారిటీ ఇచ్చిన సీనియర్ నేత బుద్దా వెంకన్న



**టీ మీడియా, డిసెంబర్ 10, హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఏపీలో రాజకీయ కాక కొనసాగుతూనే ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత గాంధీ భవన్‌లో జరిగిన కాంగ్రెస్ సంబరాల్లో టీడీపీ జెండాలు కనిపించడం ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అటు ఏపీలోనూ అక్కడక్కడా టీడీపీ శ్రేణులు తెలంగాణ ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తంచేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఏపీలోనూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ సర్కారును ప్రజలు గద్దె దించుతారంటూ టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. అయితే తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచినందుకు టీడీపీ సంబరాలు చేసుకోవడం విడ్డూరమంటూ వైసీపీ నేతలు ఎద్దేవా చేస్తున్నారు. ఈ అంశంపై మాజీ మంత్రి కొడాలి నాని టీడీపీ, చంద్రబాబు నాయుడిపై చేసిన కామెంట్స్‌కు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబు గానీ, టీడీపీ గానీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జోక్యం చేసుకోలేదని ఆయన స్పష్టంచేశారు. గాంధీభవన్ దగ్గర టీడీపీ జెండాలు కనపడితే దానితో చంద్రబాబుకు ఏం సంబంధం? అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు ఎవరైనా చంద్రబాబును దూషిస్తే.. ఇక తాము కూడా అదే రీతిలో స్పందించాల్సి ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడిని టార్గెట్ చేస్తూ ఇష్టారీతిలో మాట్లాడుతున్న సొంత పార్టీ నేతలను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత జగన్‌దే అన్నారు. తెలంగాణ ఎన్నికల ఫలితాలు చూసిన తర్వాత ఏపీ వదిలి పారిపోయేందుకు చాలామంది సిద్ధమవుతున్నారని బుద్దా వెంకన్న అన్నారు. కొడాలి నాని టీడీపీ సస్పెండ్ చేస్తే వైసీపీలోకి వెళ్లారని అన్నారు. ఆయన చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి ఇష్టారీతిగా మాట్లాడితే ఇక తాము సహించబోమన్నారు.

# గోదావరినది ఒడ్డున డంప్ యార్డ్ తో నిండిపోయిన చెత్త

- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నేత మద్దెల దినేష్



**టీ మీడియా, డిసెంబర్ 10, గోదావరిఖని :** గోదావరి నది ఒడ్డున చెత్త గుట్టల్లగా ఏర్పడి ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ... రామగుండం నగరపాలక సంస్థలోని 50 డివిజన్లో సుమారు 3 లక్షల నుండి 4 లక్షల వరకు జనాభా ఉన్నప్పటికీ 93 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన నగరపాలక సంస్థలో రోజుకు 115 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరుగుతుందన్నారు. అయితే నగరంలోని చెత్తను గోదావరినది ఒడ్డున తీసుకెళ్లి డంపింగ్ చేస్తున్నారని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు, ఎదుర్కొంటూ, అనారోగ్యానికి గురవుతున్నరని ఆవేదన చెందుతూ కార్పొరేషన్ అధికారుల తీరుపై మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో చెత్త పోసేందుకు డంపింగ్ యార్డ్ కూడా రామగుండం నగరపాలక సంస్థలో లేకపోవడం విడ్డూరంగా ఉందని, తాత్కాలికంగా గోదావరి నది ఒడ్డున చెత్తను డంపు చేస్తున్నారన్నారు. దాని వల్ల ఆ ప్రాంతమంతా పూర్తిగా అపరిశుభ్రంగా మారిందన్నారు. గోదావరి నది ఒడ్డున పోస్తున్న చెత్త మొత్తం అక్కడే కాలుస్తుండడంతో కాలుష్యం పెరిగి పొగ, దుర్వాసనతో, విషవాయువులు బయటకు రావడంతో ప్రజలు ప్రాణాలకు ప్రమాదం జరుగుతుందన్నారు. అదే విధంగా భారీ వర్షాలు వరదలు వచ్చినప్పుడు చెత్త మొత్తం గోదావరిలో కలిసి నీరు మరింత కలుషితం అవుతుందన్నారు.చెత్త డంపింగ్ యార్డ్ కోసం ప్రభుత్వ రంగసంస్థల చేతుల్లో వేల ఎకరాల భూమి ఉన్న కనీసం పది ఎకరాల భూమి కూడా ఇచ్చేందుకు సింగరేణితో సహా ఇతర సంస్థలు ఏవి కూడా ముందుకు రాకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంకో 72 రోజుల్లో సమ్మక్క సారలమ్మ జాతర ఉన్నప్పటికీ చెత్తను తొలగించడంలో రామగుండం నగర పాలక సంస్థ ఎలాంటి ప్రయిత్నాలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని, అది అలానే ఉంటే జాతరకు వచ్చే భక్తుల ప్రాణాలకు ముప్పు కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.విశాలమైన డంపింగ్ యార్డ్ కోసం సర్వే చేసి ఈ ప్రాంత శివారులో ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ, సింగరేణి అధికారులను డిమాండ్ చేశారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాన్ని చెత్త కోసం డంప్ యార్డ్ కొరకు పరిశీలించి నగర శివారులో ఎఫ్.ఎఫ్.బి.ఎస్ నేత దినేష్ డిమాండ్ చేశారు.



# రాజ్‌పుత్ కర్ణిసేన అధ్యక్షుడి హత్య కేసు

- నిందితుల అరెస్టు

**టీ మీడియా, డిసెంబర్ 10, న్యూఢిల్లీ :** రాష్ట్రీయ రాజ్‌పూత్ కర్ణిసేన అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి హత్య కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. సుఖ్‌దేవ్ హత్య కేసులో నిందితుల కోసం ఢిల్లీ, రాజస్థాన్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. నిందితుల గురించి సమాచారం అందించిన వారికి రూ. 5 లక్షల రివార్డును కూడా ప్రకటించారు. ఫోన్ లొకేషన్ ఆధారంగా రోహిత్ రాథోడ్, నితిన్ ఫౌజీ అనే ఇద్దరు నిందితులను చండీగఢ్‌లో అరెస్టు చేశారు. వీరితో పాటు మరో వ్యక్తి ఉద్ధమ్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి ఈ నెల 5న పట్టపగలు హత్యకు గురైన సంగతి తెలిసిందే. ముగ్గురు వ్యక్తులు మంగళవారం మధ్యాహ్నం జైపూర్‌లోని సుఖ్‌దేవ్ నివాసానికి వెళ్లారు. సుఖ్‌దేవ్‌తో మాట్లాడాల్సి ఉందని భద్రతా సిబ్బందికి చెప్పారు. దీంతో భద్రతా సిబ్బంది వారిని లోపలకు తీసుకెళ్లారు. కొద్దిసేపు మాట్లాడిన తర్వాత కాల్పులు జరిపారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సిసిటివిలో రికార్డయ్యాయి. ముగ్గురు దుండగుల్లో ఒకడైన నవీన్ షెకావత్ సహచరుల కాల్పుల్లో మరణించాడు. సుఖ్‌దేవ్ హత్యకు తమదే బాధ్యత అంటూ లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు అనుబంధంగా పనిచేసే రోహిత్ గోదారా గ్యాంగ్ ప్రకటించుకుంది. సుఖ్‌దేవ్ మృతిని నిరసిస్తూ ఆయన మద్దతుదారులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు.

# మాజీ మంత్రులు విచక్షణ కోల్పోయారు..

- ఆర్టీసీ నిర్వీర్యం కాకుండా కాపాడుకుంటాం
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**టీ మీడియా, డిసెంబర్ 10, హైదరాబాద్ :** అధికారం కోల్పోయిన మాజీ మంత్రులు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం గాంధీభవన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ప్రభుత్వం ఏర్పడి రెండు రోజులే అయింది. అదికాలేదు.. ఇది కాలేదు.. అని విమర్శిస్తే ఎలా? అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు ఆగం పట్టించారని పొన్నం విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారెంటీ స్కీములు మొదలు పెట్టినం.. 119 నియోజకవర్గాల్లో రెండు గ్యారెంటీ స్కీములు అమలవుతున్నాయని పొన్నం చెప్పారు. ఎన్ఎస్ యూఐ కార్యకర్త నుండి మంత్రిగా ఎదిగానని పొన్నం అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా కాంగ్రెస్ పాలన ఉంటుందని, సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ కూడా మొన్నటి వరకు లేదని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజా సమస్యలను వినడానికి, వాటిని పరిష్కరించడానికి మేం సిద్ధంగా ఉన్నామని పొన్నం చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ కు ఉన్న కమిట్ మెంట్ కు నిదర్శనం రెండు గ్యారెంటీలు అమలు చేయడమని పొన్నం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఏకఛత్రాధిపత్యంగా ఉండదని మంత్రి పొన్నం అన్నారు. ఆటో డ్రైవర్ల బాధల గురించి చర్చిస్తామని, పరిగణలోకి తీసుకుంటామని, అన్ని సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఆర్టీసీ విలీన ప్రక్రియలో ఆస్తులు వేరువేరుగా పెట్టారు.. రద్దయిన సంఘాలను కూడా చర్చలకు ఆహ్వానిస్తామని చెప్పారు. వారి సూచనలు, సలహాలు తీసుకుంటామని, ఆర్టీసీని నిర్వీర్యం కాకుండా కాపాడుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఏపీ పాలిటిక్స్‌లో వైఎస్ షర్మిల యాక్టివ్?

- పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు



**టీ మీడియా, డిసెంబర్ 10, అమరావతి:** తెలంగాణలో పదేళ్ల విరామం తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఏపీలోని ఆ పార్టీ శ్రేణుల్లోనూ కొత్త ఉత్సాహం నింపుతోంది. ఏపీలోనూ వచ్చే ఎన్నికల్లో సత్తా చాటుతామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు. ఆ దేశగా పార్టీని బలోపేతం చేయడంపై కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా త్వరలోనే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఏపీలో పర్యటించనున్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అటు ఏపీ రాజకీయాల్లోకి వైఎస్ షర్మిల వచ్చే అవకాశం ఉందన్న ప్రచారం కూడా జోరందుకుంది. ఏపీ కాంగ్రెస్‌లో ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించవచ్చని గత కొంతకాలంగా టాక్ వినిపిస్తోంది. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న షర్మిల.. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడం తెలిసిందే.ఈ నేపథ్యంలో వైఎస్ షర్మిల ఏపీ రాజకీయాల్లో యాక్టివ్ కాబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ రాజకీయాల్లోకి షర్మిల వచ్చే అవకాశం ఉందని.. ఆమె వస్తే కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా ఆహ్వానిస్తుందని అన్నారు. అలాగే త్వరలో ఏపీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పర్యటన ఉంటుందని వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి మద్దతు తెలిపేందుకు రాహుల్ గాంధీ త్వరలోనే విశాఖపట్నం రానున్నట్లు తెలిపారు. అలాగే అమరావతి రాజధాని ఉద్యమానికి మద్దతు ఇచ్చేందుకు ప్రియాంక గాంధీ త్వరలో వస్తారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఏపీకి ప్రత్యేక హోదా వస్తుందని గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. ప్రత్యేక హోదా ఇచ్చేది తెచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఏపీలో రాబోయే వంద రోజుల్లో నిశ్శబ్ద విప్లవం వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. రాబోయే ఎన్నికల్లో ఏపీలో పెను మార్పులు రానున్నాయని ఆయన జోస్యం చెప్పారు.ఆంధ్రప్రదేశ్‌లో జమిలి ఎన్నికలు వచ్చే ఏప్రిల్ నెలలో జరగాల్సి ఉంది. ఏపీలోని 175 అసెంబ్లీ నియోకవర్గాలతో పాటు 25 లోక్‌సభ నియోకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. టీడీపీ-జనసేన కలిసి ఎన్నికలకు వెళ్తున్నట్లు ఇప్పటికే ఆ పార్టీలు క్లారిటీ ఇచ్చాయి. బీజేపీ తన వైఖరిపై ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. ఒంటరిగానే ఎన్నికల బరిలో నిలుస్తామని వైసీపీ చెబుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కూడా ఏపీలో బలమైన రాజకీయ ప్రత్యామ్నాయం కావాలని , రాష్ట్రంలో పూర్వ వైభవం చాటాలని ఆ పార్టీ నేతలు ఉవ్విళ్లూరుతున్నారు.

# రాజకీయ వారసుడిని ప్రకటించిన మాయావతి



**టీ మీడియా, డిసెంబర్ 10, లక్నో:** 2024 సార్వత్రిక ఎన్నికల ముందు బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అధ్యక్షురాలు మాయావతి తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను రాజకీయ వారసుడిగా ప్రకటించారు. ఆదివారం లక్నోలో జరిగిన పార్టీ సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ఆకాష్ ఆనంద్ మాయావతి తమ్ముడి కుమారుడు. 2019లో ఆకాష్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పార్టీ తరపున ప్రచారం కూడా చేపట్టారు. అదే సమయంలో ఆయనను బిఎస్‌పి జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమించారు. గతేడాది నుండి పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. 2016లో బిఎస్‌పిలో చేరిన ఆకాష్ మాయావతి తర్వాత పార్టీలో అధిక ప్రాధాన్యం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. 2022లో రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో పార్టీ వర్గాలు చేపట్టిన పాదయాత్రతోపాటు, ఇటీవల డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చేపట్టిన స్వాభిమాన్ సంకల్ప్ యాత్రలో కూడా ఆయన కీలకంగా వ్యవహరించారు. దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసే బాధ్యతను ఆకాష్‌కు అప్పగించారని బిఎస్‌పి నేత ఉదయవీర్ పేర్కొన్నారు. మాయావతి తర్వాత ఆకాష్‌ను రాజకీయ వారసుడిగా ప్రకటించారని అన్నారు.

# కురుమూర్తి జాతర లో... మద్యం మాపియా

- అధికారులకు కమీషను ఇస్తే చాలు
- ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.150 అదనం
- -ఒక్కొక్కకి 50 వేల నుంచి 1.50 లక్షలు వరకు ముడుపుల







**టీ మీడియా, డిసెంబర్10, మహబూబ్నగర్ :** జిల్లా చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తి జాతరలో అక్రమ మద్యం ఏరులై పారుతుంది. అడ్డు అదుపు లేకుండా, రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమ మద్యం అమ్మకాలు జరిపి అమాయక కురుమూర్తి స్వామి జాతర దర్శననికి వచ్చే భక్తులను పీడిస్తున్నారు.అక్రమ మద్యం అమ్మకాలు నియంత్రించే ఎక్సైజ్ అధికారులకు చేతులు తడపడంతో ఆ వైపు కన్నెత్తి చూడక పోవడాన్ని వివిధ గ్రామల ప్రజలు భక్తులు తప్పు పడుతున్నారు.ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు చోద్యం చేస్తుండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి.ఇష్టానుసారంగా నిర్వహిస్తున్న యాజమాన్యం పై చర్యలు చేపట్టి మద్యం షాప్ ను వెంటనే సీజ్ చేయాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులపై జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.బేరం కుదిరితే పైసలు పుచ్చుకుంటున్నారని, బేరం కుదరకపోతేనే కేసుల వరకు వెళ్తున్నారని సమాచారం. ఇలా మద్యం విక్రయాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నా మద్యం కేసులు నమోదు కాకపోవడం వెనుక బేర సారాలే ప్రధాన కారణమనే ఆరోపణలున్నాయి.మందు బాబులు మద్యాన్ని కొనుగోలు చేశాక ఎక్కడ పడితే అక్కడే తాగుతున్నారు.దీనికితోడు చికెన్ మటన్ కాల్చిన కూర షాపులలో సిట్టింగ్ పాయింట్లుగా మారాయి.చికెన్ మటన్ షాప్ ల వద్దనే మద్యం విక్రయదారులు ఏర్పాటు చేస్తున్నారు. మందు బాబుల ఆగడాల కారణంగా కురుమూర్తి జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని చుట్టుపక్కల గ్రామస్థులు వాపోతున్నారు.మద్యం నియంత్రణ పోయి మద్యం విక్రయాలు, తాగుబోతుల ఆగడాలు పెరిగాయ భక్తులు, ప్రజలు వాపోతున్నారు.

మద్యం మాఫియా చాప కింద నీరులా విస్తరిస్తోంది. యజమానులు చేతులు తడుపుతుండటంతో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) అధికారులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.